REG No M 2185 REG No N 45

The First Telgu Bi-weekly in Andra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడుచున్నది

హైదరాబాదు—దక్కన్

103155 **GOLAKONDA PATRIKA** HDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర మార్గశిర శు॥ శనివారము **29—11—30** { సంచిక ౫౬

(BREAK PILLS)

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవన వంతులుగా జేయును

పలుచబడిన వీర్యమును గట్టిపరచును. ఎక్కువసేపు బలమును కలుగజేసి సంసారసౌఖ్యమునకు అవకాశ మిచ్చును. శరీరమునకు తేజస్సు కలుగజేయును. ఎటువంటి సుఖసంబంధమైన జాడ్యములైనను జేరజాలవు. 1 గంటలో వీటి అద్భుతశక్తిని కనబరచి ఆనందమును కలుగజేసి స్త్రీపురుషులను తనివినొందించు బైరాగి చిటుక. రసవిష గంధకాదులు కలియలేదు. గొడ్రాండ్రకైనను సంతానము కలుగును. 20 మాత్రల సీసా రు. 2-0-0; 60 మాత్రలు సీసా రు. 5-0-0

సెగలకు జర్మనీ ట్యూబులు 30 పెట్టె రూ. 2—9—0 పోస్టేజి వేరు. ఆర్యవైశ్య ఆశ్రమం, చికాకోల్ సిటి, (గంజాంజిల్లా)

స్వరాజ్యమిదుగో! **సిల్కు వంటి మజిలీను తాను** కారుచౌక!!

45 అంగుళముల వెడల్పు 12 గజములది 6 కమీజులకు సరిపడును. రూ 7—8—0 లు దొరలు మిక్కిలి ప్రీతిగా వాడుచున్నారు. అన్నికాలములలోను వాడతగినది కప్పుల ఆకారములు వనితసమైనవి 15 అంగుళముల మెడకొలతగల 6 కమీజుల పెట్టె రు 9-0-0 అక్కరలేనిచో ఖరీదు వాపసు చేతుము. శ్రీకాకుళం మజిలీనులకు పేరువడసినది. 7 గజంల 2 చీరెలు రూ 7-8 Gupta & co. Chicacole City

బంగారు హనుమాను మంత్రకవచము

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మాకవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచే యెవరికోరికలు కొనసాగవు? సందేహమున్నవారికి యీసమయము దాటిపోయినవెనుక విచారించుట వింతగాదు. బ్రహ్మరాక్షసులు, శాకినీ, ఢాకినీ, బాలారిష్టములు ఈకవచము ధరించిన బాసిపోవును. గొడ్డువాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు ఉద్యోగమును, విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, రోగులకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చునను టకు సందేహింప నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతా పత్రములు మావద్దగలవు. మానవులలో యెట్టిశక్తి నైననుగలదని పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుడు విశ్వామిత్రుని మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపబడెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే, ఈసమయము మించిపోయినచో దొరకుటఅసాధ్యము

రాబోవు సంగతులు ప్రశ్నలకు రూ1 జవాబుచూడు మేలుబంగారు హనుమాను కవచము ఖరీదు రూ. 5—0—0 వెండిది 3—0—0 పసిద్ధిరామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలు ఫవర్సు 8—0—0 డిటో రాగిది 2—8—0

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్ద చికాకోల్ సిటీ (గంజాంజిల్లా)

కలరా కలరా

నలువైపుల కలరా వ్యాపించినది, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు

పద్మజీ ఓస్తంజీ ముఖ్తారులగు రహీంఖాన్ సా॥ మాకిట్లు వ్రాయుచున్నారు:—

అబ్దుల్ కరీం సా॥ నర్తకులను భూసాన్ కంపెని క్లర్కులగు నోవారు గారికని అకస్మా నొకరుకును కలరా సోకను వీరుతమ ప్రాణములపై ఆశవదులుకొనిరి కాని కరామతుల్లా హుసేన్ సా॥ వర్తకులు ముఖ్యగువారు ఔషధమును క్రమముగ నుపయోగించిరి అందుచే వారు ఆరోగ్యమును పొందిరి

దీనినిబట్టి మేము విన్నవించునదేమన అంటువ్యాధులగు కలరా ప్లేగు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క మొదలుకొని అయిదుచుక్కలవరకు వారివారి వయస్సునుబట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపుచున్నాము టెలిఫోన్ ఉంది

కారఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasma th

కాచిగూడ, హైద్రాబాదు (దక్కన్)

స్థాపితము **ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్** 1923

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము శాఖలు కాకినాడ హైదరాబాదు దక్కన్

కరెంటు ఎక్కౌంట్లు: రూ. 100. అంతకుపై మొత్తములతోను తెరువ వచ్చును జనవరినుండి జూన్ వరకు సం॥ నకు రూ. 2½%, జూలై నుండి డిసెంబరు వరకు సం॥నకు 2/చొప్పునను, నెలసరికనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వబడును. హాలీఎక్కౌంట్లమీద జూలై నుండి డిసెంబరుతో అంత్యమగు ఆరునెలలకు వడ్డీఇవ్వబడదు. ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దారు ఖాతా తెరువ వచ్చును.

సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు: రూ. 1తో తెరువవచ్చును. కల్దారు ఎక్కౌంట్లపై నూటికి సం॥ నకు 4½, హాలీ ఎక్కౌంట్లుపై నూటికి సం॥నకు రూ. 4చొప్పునను, ప్రతినెల 6వ తేదీ మొదలు మాసాంతములోగా, రూ. 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తముపై వడ్డీఇవ్వబడును. ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార్ ఖాతా తెరువవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 4½% ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లువివరము, బ్యాంకునందు తెలసికొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుంచెదను.

డి. ఎన్. శాస్త్రి ఎ. ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రెటరీ } ఎస్. ఎమ్. ఎస్. విజయం ఏజంటు

కేసరి-రత్న త్రయము.

లోధ్ర

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బురుకూల, బహిష్టి కాకుండుట, అకాలబహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత రక్తహీనత, మలబద్ధకము, సూతకావాతము, కీళ్లనొప్పులు ఆకాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను కుదుర్చును.

పెద్దబుడ్డి రు 3-0-0. చిన్నది రు 1-10-0.

అమృత

రక్తశుద్ధి ద్రావకము.

ఇదిరక్తహీనత మలబద్ధకము, అజీర్ణము, ... సోమరితనము, మేహవ్రణములు, నుఖ సంకటములు, ... కడుపులో మంట మొదలగువ్యాధులను నివారించి ... కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

పెద్దబుడ్డి రు 3-0-0. చిన్నది రు 1-10-0

అర్క

జ్వర నివారిణి. బుడ్డి 1-8 చిన్న. 1-0-0

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.

Kesari kuteeram Egmore, Madras.

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును.

కరీం మోటారు టాక్సీ

౫౫౭ నాంపల్లి హైదరాబాదు స్టేషను రోడ్డు

ఆధ్యాత్మిక విద్యా విధానము

గాంధీ మహాత్ముని గీతా వ్యాఖ్యానము

కష్టములలో నున్నపుడు మాతృ స్వరూపిణియగు భగవద్గీతను చదువు కొనిన కష్టములు తొలగి చిత్త శాంతి కలుగును

సాకార పర బ్రహ్మమునందు మనస్సు నిలిపి భక్తితో పూజించు వారే పరమాత్మునికి సమ్మతులు మనుజునికి కర్మ ఫల త్యాగ మవసరము.

కురుక్షేత్రము మన దేహములోనే యున్నది ఎకమాత్మనుమన హృదయ పీఠములందు ప్రతిష్ఠించు చో మన శరీరము ధర్మ క్షేత్ర మగును

ఉపోద్ఘాతము

ఇంత వరకు ఆశ్రమ వాసులు గైకొను ప్రమాణములను గూర్చి వివరించితిని త్యాగ ధర్మమును గూర్చియు, ప్రమాణములను గైకొను ఆవశ్యకతను గూర్చియు కూడ వివరించి యుంటిని ఇప్పుడు ఏ గ్రంథమును మనము ప్రతిరోజు బఠించి, పదునెనిమిది రోజులలో పూర్తి చేయుదుమో ఏ గ్రంథ తాత్పర్యమును నిరంతరము మననము మననము చేయుచుందుమో, ఏ మహా గ్రంథమును ఆధ్యాత్మిక విద్యా విధాన మని మనము భావించు చుందుమో, అట్టి భగవద్గీతను గూర్చి ముచ్చటించెదను

ఏ గ్రంథమును మనము ప్రతి యడుగున ఉపయోగింప దలచు చుందుమో ఏ గ్రంథసహాయముచే సిగూఢ ములును, అగాధములును నగు మానవ ప్రవృత్తుల నవగాహనము చేసికొన నెంతుమో ఆ గ్రంథమును సమగ్రముగా తెలిసికొని, నిరంతము మననము చేసికొన దలచుచో, ఆ గ్రంథములో మనము ఐక్యము చెందవలెను కష్టములలో నున్నప్పుడెల్ల మాతృ స్వరూపిణియగు భగవద్గీతను చదువుకొను చుందును ఆ మహాతల్లియు నా కష్టముల పారద్రోలి చిత్త శాంతి నొసంగు చుండును ఆ గ్రంథము నే నెట్లు అవగాహనము చేసికొను చున్నానో తెలిసి కొనుచో భగవద్గీతను పఠించి దాని వలన దుఃఖశాంతి బొందు మహాశయులు యింకను క్రొత్త సంగతులను నేర్చుకొన గలుగుదురు ఆ గ్రంథము వలన నింకను సహాయము బడయ గలుగుదురు.

భక్తి యోగము

ఈ రోజున 12 వ అధ్యాయము యొక్క సంగ్రహము నిత్తును ఈ అధ్యాయము నందు భక్తి యోగమును గూర్చి, అనగా ప్రేమద్వారా భగవత్సాక్షాత్కారమును బొందుటను గూర్చి వివరింపబడి యున్నది వివాహ సమయమున యీ అధ్యాయమును వల్లెవేసి తాము చేయవలసిన పంచ యజ్ఞములలో నొక్క దానినిగా దీనిని భావింపుడని సతీ పతులకు మనము బోధించు చున్నాము భక్తి లేనిది కర్మ కాండయు, జ్ఞానకాండయు నిరర్థకములు అవి మనుజునికి భారముగాకూడ నుండ వచ్చును కావున ప్రేమాపూరిత మనస్కులమై యీ గ్రంథ మననమునకు గడంగుదము.

సాకార నిరాకార పరమాత్మ స్వరూప చింతనము

అర్జునుడు కృష్ణ పరమాత్మ నిట్లడుగు చున్నాడు సాకారుడవగు నిన్ను శ్రద్ధాళువులై భజించు భక్తులు ఉత్తములా? లేక అవ్యక్తుడవును, అక్షరుడవును నగు నిన్ను భజించు యోగులు ఉత్తములా? (12-వ అధ్యాయము 1-వ శ్లోకము) ఈ ప్రశ్నకు శ్రీకృష్ణ భగవానుడిట్లు ప్రత్యుత్తర మొసంగు చున్నాడు —

"ఎవరు నాయందు అనగా సాకార పరబ్రహ్మము నందు మనస్సు నిలిపి, శ్రద్ధతో, భక్తి భావముతో నుపాసించు చున్నారో వారు నాకు సమ్మతులు (అధ్యాయము 12 శ్లోకము 2) మరియు ఎవరు యింద్రియ గ్రామమును బాగుగా నియమించి సర్వత్ర సమబుద్ధి గలవారై అక్షరమును, అవ్యక్తమును అనిర్దేశ్యమును, అచలమును, నగు పరమాత్మను భజించు చున్నారో వారుగూడ నన్నే పొందు చున్నారు, (12 అధ్యాయము-3, 4 శ్లోకములు)

కావున యీ రెండు పద్ధతులలోను ఒకటి గొప్పదనియు, ఒకటి తక్కువదనియు చెప్ప వీలు లేదు కాని దేహధారులు అవ్యక్తమును అచింత్యమును నగు దానిని గ్రహించి దానిపై భక్తి నిల్పి భగవత్సాక్షాత్కారమును బొందుట దుర్లభము పరమాత్మ గుణాతీతుడును, మానవ చక్షువుల కగమ్య గోచరుడునై యున్నాడు అట్టి వస్తువుపై భక్తి నిలుపుట చాలకష్టము, కావున తెలిసియో తెలియకయో దేహధారు లందరు భగవంతుని సాకార స్వరూపమునే చింతనము చేయుదురు

కర్మ యోగము

కృష్ణ భగవానుడిట్లను చున్నాడు

"సాకారమగు నావిగ్రహమునందు మనసు నిలుపుము నీకున్నదంతయు, భగవంతుని, దివ్యపాద సన్నిధి నర్పింపుము ఇట్లు చేయజాలక పోయితివేని చంచలమగు మనోప్రవృత్తులను అభ్యాస యోగముచే గ్రహింపగడంగుము యమనియమ, ప్రాణాయామ ఆసనాది అష్టాంగ యోగముచే మనస్సును వశపరుచు కొనుము, ఇది చేయ జాలక పోయితివేని నీవుచేయు కార్యమును భగవత్ కైంకర్యముగా చేయుచుండుము ఇట్లు చేయుటవలన క్రమశః ప్రపంచ వ్యామోహమును బంధు వర్గముపై ప్రేమయు తగ్గిపోవును నీవు నిష్కళంకుడవును, నిర్మలుడవును నగుదువు నీలోలీనమై యున్న భక్తి భావము పైకి పొంగును

నిష్కామ కర్మము

ఇదికూడ నీవు చేయజాలక పోయినచో కర్మఫలత్యాగము గావింపుము నీవు చేయుకార్యములకు ఫలితము కావలెనని కోరకుము నీ నియమిత కృత్యములను నిరంతరము చేయుచుండుము తాను చేయు కార్యములయొక్క ఫలితములను మనుజుడు కర్తకాజాలడు కారణార్థములన్నియు సమకూడిన తరువాతనే ఫలితము కలుగునని తోచుచున్నది కావున నీవు నిమిత్త మాత్రముగానే యుండుము నీకు నేను బోధించిన నాల్గుమార్గములలో నొకటి గొప్పదని ఒకటి నీచమని తలపవద్దు వీనిలో నీకేదివీలగునో దాని నంగీకరించి నన్ను చేరుము

నిజమగు భక్తుడు

యమనియమాదియోగ సాధనములకంటె భగవత్కథలను విని వానిని మననము చేసికొని వాని తత్వమును గ్రహించు పద్ధతి సుకరమని తోచుచున్నది భగవద్గీతలో నిది జ్ఞానపద్ధతి యని పేర్కొనబడినది దీనికంటె చిత్తైకాగ్రత యు పూజావిధియు సులభమార్గముగా నగపడుచున్నది ఇది ధ్యాన పద్ధతిగా వివరింప బడినది కర్మఫల సన్యాసము దీనికంటె సులభ మార్గముగా నుండ వచ్చును ప్రతి వానికి ఒక్కటే పద్ధతి సుకరముగా నుండునని చెప్ప వీలులేదు కొందరు ఈ మార్గముల నన్నిటిని అవలంబింప వలసియుండును వీనికన్నిటికి పరస్పర సంబంధము కలదు. ఎట్లున్నను నీవు భక్తుడవు కాదలచి యున్నావు కదా గమ్యస్థానమును యే మార్గముననైనను పొందుము ఎవరు నిజమైన భక్తుడో చెప్పుటయే నావిధి భక్తుడు నిరసూయుడు తన యందును, నిఖిల భూతములందును సమహితత్వమున మెలంగువాడు కరుణామయుడు ఇట్టి పదమును బొందుట కతడు రాగద్వేషాదులను పారద్రోలును అహంభావమును చంపుకొని వినమ్రుడగును అతనికి కష్టములును సుఖములును సమానములే, తన కపకారము గావించినవారి నతడు క్షమించును తన తప్పిదములను క్షమించుటకుగాను ప్రపంచమును వేడుకొనను అతడు నిత్యసంతోషి, సత్య ప్రతిజ్ఞుడు తనబుద్ధిని మనస్సును, సర్వస్వమును భగవదధీనము గావించువాడు ఇతర జీవజాలమున కతడు కష్టముగాని భయముగాని కలుగ జేయడు ఇతర జంతువుల వలన నతనికి కష్టమును భయమునుగూడ ఏ మాత్రమును లేదు భగవద్భక్తుడు శీతోష్ణ, కష్టసుఖ శైత్యాది ద్వంద్వాతీతుడు కామాది రహితుడు, నిష్కల్మషుడు, వివేకి, మత్సర శూన్యుడు, కర్మ ఫలత్యాగియై యతడు స్థిర ప్రతిజ్ఞుడై యుండును ఏదియెట్లు జరిగినను సరే అతనికి దుఃఖములేదు ఇట్టివానికి పగవారు లేక, గౌరవము లేదు, అవమానము లేదు

శాంతుడై, యదృచ్ఛా లాభసంతుష్టుడై, ఏకాకియై ఆత్మ జిజ్ఞాసా తత్పరుడై, ప్రపంచములో జరుగు కార్యముల విషయమై తామరాకుపై నీటి బొట్టువలె అంటి యంటనట్లు ప్రవర్తించుచు నతడు వర్తించు చుండును ఈ విధముగా ప్రవర్తించుచు, నాయందు శ్రద్ధా తత్పరుడై యుండువాడు నా భక్తుడు"

అర్జునవిషాద యోగము

పాండవులును కౌరవులును తమ తమ సైన్యములతో యుద్ధభూమియందు నిలిచినప్పుడు దుర్యోధనుడు గురుపైపుల వారియందును అతిరథ మహారథులను వర్ణించుచున్నాడు ఇరుపైపుల వారును యుద్ధసన్నద్ధులై తమ శంఖముల నూదుచుండగా అర్జునుని సారథియగు శ్రీకృష్ణ భగవానుడు రెండుసైన్యముల మధ్యకు రథమును తోలు చున్నాడు యుద్ధసన్నద్ధులైన రెండు సైన్యములను గాంచి అర్జునుడు ద్రోణ మోహసమానను

దై శ్రీకృష్ణునితో నిట్లనుచున్నాడు వీరితో నెట్లుయుద్ధము చేయగలను? వారు పరాయివారైనచో తక్షణమే వారితో యుద్ధము చేసియుండెడువాడను. కాని వీరు నాస్వజనము. కౌరవులకు పాండవులకును వ్యత్యాసమేమున్నది? వారు నా సహోదరులు చిన్ననాటనుండియు మేము కలిసి పెరిగితిమి, ద్రోణుడు కౌరవులకు మాత్రమే గురువు కాదు. మాకు సమస్తశాస్త్రములను నేర్పినది. బ్రాహ్మణోత్తముడే భీష్ముడు మా కుటుంబమున కంతటికిని పితామహుడు అతనితో నెట్లు యుద్ధము చేయగలను? కౌరవులు దుర్మార్గులనుట నిజమే వారనేక దుష్కార్యము లొనరించిరి మాకనేక అన్యాయముల నొనరించిరి మా భాగమును వారపహరించిరి ద్రౌపదివంటిమహా పతివ్రతను, మా ధర్మపత్నిని వారు అవమానపరచిరి ఇట్టియుపచారముల ననేకములను వారుగావించిరి. కాని వారిని చంపుటవలన నేమి ప్రయోజనము? వారు జ్ఞానశూన్యులవలె నున్నారు నేనుకూడ వారివలెనేయెందుకు ప్రవర్తింపవలెను? నాకుకొంత జ్ఞానమున్నది. మంచికి చెడ్డకు భేదము తెలిసికొన గల స్థితి నాకు కలదు కావున బంధువులను చంపుట పాతకమనినే నెరుంగవలెను పాండవుల భాగమును వారపహరించిన నేమాయె మమ్ములను వారు చంపనిండు, తిరిగి వారిని చంపుటకు మేమెట్లు పూనుకొనగలము హా కృష్ణా, మహానుభావా, ఈ నా బంధువులతో, గురువులతో, స్వజనముతో నేను యుద్ధము చేయజాలను

'నాది నీది అను భావము' మరచిపొమ్ము

ఈవిధముగా మొదటి యధ్యాయము ముగియుచున్నది ఈ అధ్యాయముపేరు అర్జున విషాదయోగము విషాదమనగా దుఃఖము. అర్జును డనుభవించిన విషాదము మనముకూడ ననుభవింప వలెను. యోగవిద్యాసక్తియు, జ్ఞానతృష్ణయు లేనిది జ్ఞానమెట్లు సమకూడును? యిది మంచి యిది చెడ్డ యను విషయమునుగూడ తన మనస్సులో విచారింపదలచని వానిని మతోపన్యాసము లెట్లుద్ధరింపగలవు?

శరీరమే ధర్మక్షేత్రము

కురుక్షేత్రసంగ్రామ రంగముగా నుండెనని వర్ణింపబడినది కాని నిజముగ కురుక్షేత్రము మన దేహములోనే యున్నది మన దేహము కురుక్షేత్రమును ధర్మక్షేత్రమునుగూడనై యున్నది భగవన్నిలయమని తలచి పరమాత్మను మన హృదయపీఠములందు ప్రతిష్ఠించుచో మన శరీరము ధర్మక్షేత్రమగును ఈయుద్ధభూమిలో నెప్పుడును యేదో ఒకయుద్ధము జరగుచునే యుండును 'నావారు నీవారు' అనుభేదమువలననే యిట్టి యుద్ధములన్నియు జరగుచున్నవి కావున ధర్మశూన్యతకు మూలము రాగ ద్వేషములని యిక ముందు కృష్ణభగవానుడు అర్జుననితో చెప్పును ఇది నాదియని యెప్పుడు తలతుమో అప్పుడె అనురాగము కలుగుచున్నది. ఇది నాదికాదు అని యెప్పుడు తలతుమో అప్పుడే అసహ్య ద్వేషము కలుగుచున్నవి నాదినీదియను తారతమ్యమును మరువవలెనని గీతయు ప్రపంచమునందు గల యితర మతగ్రంథములును స్పష్టము చేయుచున్నవి అనగా రాగద్వేషములను వదలిపెట్టవలెను. ఇట్లు చెప్పుట బహుసులభము. ఆచరించుట మహా కష్టము ఆచరణయే కర్తవ్యమని భగవద్గీత బోధించుచున్నది. ఎన్ని బోధించుచున్నదో ముందు వ్యాసములలో తెలిసికొన ప్రయత్నించెదము

గ్రామసమాచారములు

అచ్చంపేట

(ఒక విలేఖరి)

ఈగ్రామము అమరాబాదు తాలూకాలో గలదు, ఇచట ౧౨ ౧౦ తేదిన ప్రాథమిక పాఠశాలయందు మహా ఘనతవహించిన శ్రీ నిజాం ప్రభువర్యుల జన్మదినోత్సవము సలుపబడినది ఈసభకు పురజనులు కూడ వచ్చిరి పాఠశాల భవనము రంగురంగుల పతాకములచే అలంకరింప బడెను శ్రీ వారి పరిపాలనము వలన కలుగుచున్న మేళ్లను కొనియాడి వారి కాయురారోగ్యైశ్వర్యములు ప్రసాదింపుమని ప్రార్థింపబడెను

ఆ పిదప [illegible] బంగ్లాయందున్న [illegible] పతాకము [illegible] అబంగ్లాకూడ బాగుగ నలంకరింపబడెను [illegible] జరిగిన [illegible] సభ [illegible] అందు సంస్కృతాంధ్ర పండితులగు [illegible] వెంకటరామ కవిగారు శ్రీవారిపై కొన్ని పద్యములు జదివిరి. బీదలకు వస్త్రదానము చేయబడెను, విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టబడెను రాత్రి పాఠశాలపై దీపములు వెలిగించబడెను.

మధిర

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

౨ ౨ [illegible] వరి విస్తరించినది [illegible] బాగుగ [illegible] కాని ఇంకొకసారి వర్షము కురిసిన బాగుగ ఫలించగలదు [illegible] ధర చాల తగ్గిపోయినది.

పశువ్యాధి

ఇచట పశువ్యాధి ప్రబలగ దేవతకు బలియిచ్చుటకై ప్రయత్నించిరి కాని ఒక దేవీభక్తుని ప్రబోధము వలన పురజనులు [illegible] చేసిరి ఇపుడు వ్యాధి కూడ తగ్గినది.

పూర్ ఫండు

పాఠశాలలో బీద విద్యార్థులకు సహాయము చేయుటకు పూర్ ఫండ్' అని యుండును ఈనిధికై ఒక ఆట నిచ్చెదమని [illegible] నాటక [illegible] చెప్పగ పాఠశాలలోని బెంచీలు కుర్చీలు నాటకవారికి [illegible] కుర్చీలు [illegible] బాధ్యులు?

నిజాంపేట

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

౨ [illegible] తేది, [illegible] బత్తాయి [illegible] జరుగుచున్నవి. తేసంగికై పొలములలో ఎరువు పోయుచున్నారు ధాన్యమునకు ధరలు లేవు రైతులు, తమకు పండిన ధాన్యమంతయు విక్రయించినను భూమి శిస్తుకై సరిపోవుటలేదు

అకాల మరణము

నిన్నరాత్రి ఒక రైతు [illegible] కళ్లము [illegible] యుండి హఠాత్తుగ మరణించెను [illegible] యుండువారందరు గ్రామములోనికి పోయిరి ఇతడు ఒంటరిగ యుండెను. [illegible] భోజనము [illegible] రాక [illegible] అటుపిమ్మట అరగంటకే ప్రాణము విడెను పోలీసు [illegible] వచ్చి పంచనామా చేసి శవ దహనము [illegible]

ప్లేగు

ఇచటికి సమీపమునందున్న అక్కన్నపేటలో ప్లేగు వెలుకలు పడినవి

హనుమకొండ

[ఒక విలేఖరి]

సలాబత్ జా బహదురు పర్యటనము

౨ ౯ తేది [illegible] ౧౦ గం ల [illegible] నిజాం ప్రభువు సోదరులగు నవాబ్ సలాబత్ జా బహదురు గారితో విచ్చేసిరి వరంగలు [illegible] దారా [illegible] మౌల్వీ అబ్దుల్ [illegible] ఖాన్ [illegible] వారికి స్వాగతమొసగిరి [illegible] బహదూరు బాగునందు [illegible] శుక్రవారమునాడచటనే యుండిరి

౨ ౧ తేది [illegible] తోయి [illegible] గంటలకు విచ్చేసిరి ౨ ౧ [illegible] తేది ఓరుగల్లు దుర్గమును [illegible] సాయంకాలము [illegible] గంటలకు [illegible]

౨ ౧౨ వ తేదిన [illegible] చేరిలు [illegible] మౌల్వీ జిలాను [illegible] సాయంకాలము [illegible] కాలేజీకి విచ్చేసి విద్యార్థుల [illegible] మౌల్వీ [illegible] అవ్వల్ [illegible] కూడా నుండిరి [illegible] గంటలకు [illegible] దేవాలయము చూచి [illegible] వెడలిరి

౨ ౧౪ వ తేదిన [illegible] సాయంకాలము [illegible] గంటలకు [illegible] దారికి విచ్చేసిరి ౨ ౧౫, ౧౬ వ తేదీలలో [illegible] కాలేజియందు [illegible] విద్యార్థులు కొన్ని [illegible] జరిగిరి వారిలోకొందరు విద్యార్థులకే నవాబు సాహెబు [illegible] బహుమానము లొసగిరి ౨ ౧౭ వ తేది శుక్రవారం తిరిగి హైదరాబాదుకు విచ్చేసిరి

[illegible]

మౌల్వీ [illegible] ౨ ౨౦ వ తేదిన ఆసిఫాబాదునకు [illegible] వెడలిరి

ఖమ్మంమెట్టు

[స్వకీయ విలేఖరి]

కీర్తిశేషులైన [illegible] దేశముఖు గారి [illegible] భవనమున [illegible] ఆదివారము [illegible] దినమున మహాఘనత [illegible] శ్రీ రాజావారి జన్మదిన మహోత్సవము జరిగినది [illegible] భార్య అధ్యక్షత వహించిరి [illegible] ప్రజల సౌఖ్యము [illegible] మహోపకారము [illegible] శ్రీవారు స్త్రీలు [illegible] గ్రహించి [illegible] పాఠశాలలకు [illegible] దేశాభ్యుదయము [illegible] శ్రీవారిని [illegible] కుటుంబమును [illegible] పరమేశ్వరుని ప్రార్థించిరి [illegible] తెలిసిన విషయము [illegible] స్త్రీలు సభకు విచ్చేసిరి

నంగునూరు

[ఒక విలేఖరి]

కాలస్థితి

౨ ౨౦ తేది [illegible] విశాఖ [illegible] కొన్నిచోట్ల [illegible] వర్షము కురియుటచే [illegible] చెరువులకు [illegible] తటాకములలో [illegible] పశువులకు [illegible] ఇప్పుడు పశువులు త్రాగుటకు నీళ్ళు సరిపోవు జలమే తటాకములలో గలదు. [illegible] అనంతరము [illegible] యిబ్బంది [illegible] ప్రజలు [illegible] ధరలు తగ్గియున్న [illegible] సంవత్సరముల నుండి ప్రతి దినము అధిక క్రయమునకు విక్రయించుచు [illegible] ద్రవ్యము [illegible] ఇప్పటికి [illegible] పరమేశ్వరుడు [illegible] నిను విలపించుచున్నారు

పురపారిశుద్ధ్యము

ఈగ్రామమున కొన్ని స్థలములలో [illegible] కొన్నిచోట్ల [illegible] ప్రోగుచేయుట [illegible] దిమిత [illegible] ప్రబలుచున్నది [illegible] ఇచ్చెదరని [illegible] గ్రామ [illegible] పారిశుద్ధ్యము [illegible] దృష్టియుంచి [illegible] జనుల ఆరోగ్యమును కాపాడుదురు గాక

నైజాము సాగరు ప్రాజెక్టు

(స్వకీయ విలేఖరి)

సీ. సీ. పాలు దొరవారికి వీడుకోలువు

౨౮ వ తేది — శ్రీయుత సీ. సీ. పాలు దొర వారు డిప్యూటీ చీఫు యింజనీరు పదవి నలంకరింప బోవుచున్నందున వారి స్మృత్యర్థము సెక్రటేరియట్టు ప్రాజెక్టు నందు మిగుల శోభాయమానముగ వారి యోగ్యతానుసారముగ వేద పాదముల కీర్తిప్రదమగు కొన్ని కార్యములు చేయు న్యాయాన్యాయములు పరిశీలించి యోగ్యాయోగ్యతలను దగు సమ్మానము లొసగుట వారికి సహజగుణము వారి వీడుకోలుపు చింతిల్లని వారు లేరు ప్రాజెక్టునందలి గుత్తదారులందరు చేయు తోటయందు ౨౨—౧౧—౩౦ నాడు విందు నొసగిరి ఉద్యానవనమంతయు తోరణములచే నలంకరింప బడెను గనుక విద్యుచ్ఛక్తి దీపికలతో విలసిల్లుచుండెను

వీరిచే నవ స్వీకరింపబడిన ఉద్యోగమున ఆ పేరములు వానిలో గోదావరి జలాశయము రాయనపల్లి జలాశయము నైజాము సాగరు జలాశయము మంజీరా వారధి వాందేను, సోను వారధులు ముఖ్యమైనవి

—

ఓం వైదిక ధర్మ బోధిని సభ

—

శారదా చట్టమును రద్దుచేయ వలయునని కోరుట

—

హైదరాబాదు సికింద్రాబాదు సనాతన వర్ణాశ్రమ హిందువుల సార్వజనిక సభ సికింద్రాబాదు నందు ఫిబ్రవరి నెల ౧౬ వ తేదిన జరిగెను జగద్గురు శ్రీ శంకరాచార్యుల తీర్థ దండిస్వామి గారధ్యక్షత వహించిరి ఈ క్రింది తీర్మానములు గావింపబడినవి —

౧. నిజాం ప్రభుత్వము వారు శారదా బిల్లును చట్టము చేయవలెనని సభ వారభినందించుచున్నారు

౨. పండిత కేశవరావు గారు తెచ్చిన బిల్లును చట్టముగ చేయుటను ఆమోదించకుండుటకై నిజాం ప్రభుత్వము వారిని ఈ సభ వారు కోరుచున్నారు. ఏలయన ఇప్పటి శాసన సభయందు ప్రజా ప్రాతినిధ్యము లేదు అందుచే పూర్వాచార పరాయణులగు హిందువుల యొక్క మత విషయములలో జోక్యము కలిగించు కొనరాదు

౩. రాబోవు జనాభా లెక్కలలో హిందువులలో సనాతన ధర్మావలంబులు ఎందరో ఆర్య బ్రహ్మ సమాజీయులెందరు ఉండిరో తెలుపుటకు ప్రత్యేకముగ లెక్కలు తీయుటకొరకు ఆజ్ఞ ప్రసాదించుటకై నిజాం ప్రభుత్వము వారిని ఈ సభ ప్రార్థించుచున్నారు

౪. నిజాం రాష్ట్ర శాసన సభయందు అన్ని వివాహ మతాచారములు గలవారికి ప్రాతినిధ్యము నొసగు నంతవరకు మత విషయిక చట్టములేవియు చేయరాదని కోరుచున్నారు

౫. శారదా చట్టమును రౌండు టేబిల్ సభానంతరము శాసన సభలేర్పడు నంతవరకు అమలులో నుంచరాదని ఇండియా ప్రభుత్వము వారికి సభ సూచించుటకై వైస్రాయి గారిని ఈ సభవారు కోరుచున్నారు

౬. రౌండు టేబిల్ సభానంతరము శాసన సభలేర్పడు నంతవరకు మత విషయిక బిలు శాసన సభయందు ప్రవేశ పెట్టకుండ ఆ సభలో గల సర్వ్వాంగ మహారాజ బ్రిటిష ప్రధాన మంత్రి గారికిని చక్రవర్తికిని సూచించుటకై ఈ సభవారు కోరుచున్నారు

౭. రాజా బహాదురు శ్రీ కమలా భాగ్య లక్ష్మి రంగస్వామి అయ్యంగారు జీ నిపుణులు పండితులు ఆచార వాక్పటుత్వ గార్లను శాసన సభల కెన్నుకొన బడుటచే ఈ సభ వారభినందించుచున్నారు

—

భారత ప్రభుత్వ నివేదిక

—

నవంబరు ౨౨ తారీఖువరకు భారత దేశము నందలి స్థితిని వివరించుచు భారత ప్రభుత్వము వారిట్లు వ్రాయుచున్నారు,—

ఈ రెండు నెలలలో వివిధ రాష్ట్రములలో పరిపాలన పరిస్థితులు యింకను వర్ధిల్లుచున్నవని నవంబరు ౧౫ తారీఖువరకు రాష్ట్రములనుండి వచ్చిన వార్తలు తెలుపుచున్నవి మద్రాసు రాష్ట్రములో అంతరంగికముయు లేదు జైలులనుండి విడుదల చేయబడినవారిలో చాల కొద్ది మంది మాత్రమే మరల అందోళనమును సాగింప ప్రయత్నించిరి.

బిహారు ఒరిస్సాలో స్థితిగతులు మునుపటికంటె బాగుపడినవి. చాల కొద్దిమంది ఖైదు చేయబడుటయే యిందుకు నిదర్శనము కాని ఈ ౧౫ రోజులలో అచ్చటచ్చట కొంత దౌర్జన్యము జరిగెను ఎక్సైజు తగ్గినది శాసనోల్లంఘన వ్యాప్తిలో అరెస్టయినవారు పూర్వము వలె పెంకితనము చూపుటలేదు

వంగ రాష్ట్రము

వంగ రాష్ట్ర ప్రభుత్వము వారు ఎట్టి నివేదికయు మాకు పంపలేదు ఇదివరకు కష్టము కలిగించిన కొన్ని జిల్లాలలో స్థితి యిప్పుడు బాగుపడినది మిడ్నాపూరు జిల్లాలో రాజీనామా నిచ్చిన చాలమంది గ్రామ కొలువివారలు మరల తమ పనులలో చేరుచున్నారు.

సంయుక్త రాష్ట్రములు

సంయుక్త రాష్ట్రములలో పట్టణముల యందు అందోళన తగ్గుచున్నది అప్పుడప్పుడు ప్రదర్శనము తప్ప మరియే మియు యిచ్చట నగుటలేదు గ్రామముల యందు ప్రజలను కాంగ్రెసు పన్నులు నిరాకరణకు ప్రేరణగా చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి ధరలు తగ్గినందువలన రైతులు దాగలను పన్నుల నివ్వ వలదని వారు ప్రబోధించుచున్నారు. ఈ రాష్ట్రములో ౧౦౦ కి ౨౦ మంది క్షమాపణనిచ్చి ఖైదులోనుండి విడుదలయిరి

అసాము

అసాము రాష్ట్రములలో స్థితిగతులు మునుపటికంటె చాల బాగుపడినవి ఎక్సైజు అమ్మకము చెప్పవచ్చును

ఢిల్లీ

ఢిల్లీలో గూడ పికెటింగు పూర్వమువలెనే లేదు కాంగ్రెసు సభలు [illegible] అన్ని రాష్ట్రముల లోను సభలు [illegible]

నిరంకుశ పత్రికా శాసనము అమలు పొందుట

ప్రెస్ ఆర్డినెన్సు అమలునందుండుటవలన కొన్ని పత్రికలు శాసనోల్లంఘనోద్యమమును ప్రోత్సహించుచున్నవని యీ ప్రభుత్వము రక్షణ లేనందున కష్టించి వానిని అట్టుచున్నవనియు వివిధ రాష్ట్రములనుండి వచ్చిన వార్తలు తెలుపుచున్నవి.

బొంబాయి రాష్ట్రము

గతవారములో బొంబాయియందు ఎక్కువ లేమియును లేదు నగరము శాంతముగానే యుండెను. గుజరాతులో స్థితిగతులు అంత ఆతురత కలిగించుటలేదు ఉద్యమము మునుపటికంటె తక్కువైపోయినది ఎక్కడనో ఒకచోట తప్ప ఉద్యమమంతయు దౌర్జన్యరహితముగానే యున్నది కాని ప్రభుత్వము వారిని ఆటంకము పరచు పద్ధతులను ప్రజలవలంబించుచున్నారు. కరాచీలో అవమానకరము లగు దుండగములు జరిగినట్లు తెలిసినది. కాని వివరములు తెలియలేదు. జవహార్ దినము ఉత్సవములు దేశమంతట జరిగెను.

సిమ్లా రాజ్యాంగ నివేదిక

రౌండు టేబిల్ సమావేశములో జరుగుదానిని గూర్చి అన్ని వార్తల పత్రికలు చాల శ్రద్ధగా నున్నవి ఇండియా ప్రభుత్వము వారి రాజ్యాంగ నివేదిక ప్రకటింప బడిన తరువాత సభవారి యొనర్చుచున్న సూచనలను గూర్చి పత్రికలలో యిదివరకంటె హెచ్చుగా చర్చ జరిగినది. భారత పత్రికాభిప్రాయము భారత ప్రభుత్వమువారి సూచనలకు విరుద్ధముగా నున్నది అనేకములలో సైమను నివేదికకంటె భారత ప్రభుత్వమువారి సూచనలు కొంత అభివృద్ధికరముగా నున్నవని కొన్ని లిబరలు పత్రికలు వ్రాసినవి. కేంద్ర ప్రభుత్వమునందలి మార్పులు వారికి తృప్తికరముగా లేకుండెను.

అందను సభలో సాంఘిక సామరస్యము కలిగించు టకు జరుగుచున్న ప్రయత్నములను గూర్చి భారతీయులు చాల శ్రద్ధ చూపుచున్నారు. ఫెడరేషను గూర్చి [స్వరాజ్య ప్రభుత్వము] గుఱించికంటె యిప్పుడు శ్రద్ధ హెచ్చినది. సభ్యోపన్యాసములను గూర్చియు సభ జరుగుట గూర్చియు ప్రజలు ఆశతో చూచుచున్నారు.

—

స్థానిక వార్తలు

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము
క్రొత్తకార్య నిర్వాహక వర్గము

ది 28 11 1930 శుక్రవారమునాడు సమావేశమయిన మహా జనసభయందు నిలయపు 30 వ సంవత్సరమునకు గాను కార్యనిర్వాహక వర్గము ఈ క్రిందివిధముగా ఎన్నుకొనబడెను.

అధ్యక్షులు

శ్రీ రాజానాయని వేంకట రంగారావు బహాదురువారు

ఉపాధ్యక్షులు

1 శ్రీయుత పింగిళి కోదండ రామరెడ్డిగారు
2 " వే రంగభామనాయుడుగారు

కార్యదర్శి

ఆదిరాజు వీరభద్రరావుగారు

సహాయకార్యదర్శి

కస్తూరి కిష్టరావుగారు

గ్రంథపాలకుడు

తిరుమల కృష్ణ శర్మగారు

అనధికార సభ్యులు

1 గాడేపల్లి సత్యవతీ దేవిగారు
2. పందిటి వీరరాఘవమ్మగారు
3 నడింపల్లి సుందరమ్మగారు
4 సురవరం ప్రతాపరెడ్డిగారు
5 మాడపాటి హనుమంత రావుగారు
6 గాడేపల్లి సూర్యప్రకాశ రావుగారు
7. బూర్గుల రామకృష్ణ రావుగారు
8 మాడపాటి రామచంద రావుగారు
9. ఇల్లిందల సీతారామ రావుగారు

అపవాదము

ఆంధ్రవిద్యార్థి సంఘస్థాపకులలో నొకరును ఆంధ్రయువజన సంఘస్థాపకులును, ఆంధ్రవాణి ముద్రణాల యాధికారులుగా నుండినవారు న్యాయిరాజా పత్రిక సంయుక్త సంపాదకులుగా నుండినవారును, నగు శ్రీయుత సి యన్ నాయుడుగారి గురించి ఇటీవల కొందరు లేని పోని నిందలమోపుచు తిరుగుచున్నటుల తెలియుచున్నది. ఇయ్యది గర్హమైన విషయము ప్రజలు ఇట్టి దుష్టప్రచారకుల ప్రలాపముల విన కుందురుగాక యని మాకొక విలేఖరి వ్రాయుచున్నారు

ఉస్మానియా కళాశాల

ఈ కళాశాల విద్యార్థులు సీతకాలపు సెలవులలో ఉత్తర హిందూస్థానము, లంక కలకత్తా ఔరంగాబాదు, నిజాంసాగరు ఓడరు బిజాపూరు కట్టడములుమున్న గువి చూచుటకై పోనున్నారు

స్కౌటు రాలె

గురువారము సాయంత్రము నిజాం కాలేజి మైదానమునందు హైద్రాబాదు స్కౌటుర రాలె జరిగెను నవాబు అకీలుజంగ్ బహాదురు ఇతర అధికారులు, వచ్చియుండిరి ధ్వజారోహణము జరిగెను స్పోర్ట్సు జరిగించిరి బహుమానము లొసగబడెను

చాడ్విక్ మెడల్

యం సి ఎల్ బ్రాంచి ... లండను యునివర్సిటి ఇంజనీరింగు పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనందుకు చాడ్విక్ మెడల్ బహుమానముగ నొసగబడెను

బహిరంగసభ

రెడ్డివిద్యాలయ హాలునందు రేపు 30 ౧౧ 30 సాయంకాలము ౫_30 గంటలకు హిందూ మతంతూద్వాహ బిలు గురించి బహిరంగ సభ జరుగును ... యమ్ కె పిళ్లెగారు అగ్రాసనము వహింతురు శ్రీమతి పద్మజాబాయిగారు శ్రీయుతులు గాడేపల్లి సూర్యప్రకాశరావు శ్రీ ... బూర్గుల రామకృష్ణరావుగారలు ఉపన్యసింతురు స్త్రీలకు ప్రత్యేక స్థలము

వివిధవార్తలు

నెహ్రూ జనకుడు

పండిత మోతీలాలు నెహ్రూగారి గారోగ్యము సరిగా లేదని అసోసియేటెడ్ వార్తలు తెలుపుచున్నవి

వందేమాతరమన్నందులకు దవడపై కొట్టుట

బొంబాయి క్రానికల్ పత్రిక ఇట్లు వ్రాయుచున్నది —

ఒక స్త్రీ పికెటింగు చేసినందులకు గాను పోలీసువారామెను చార్జి చేసి అరెస్టు చేసిరి ఇంతలో జనులు గుమిగూడిరి అందొకడు వందేమాతరం అని కేక వేయగా అచట నున్న పోలీసు అఫీసరు అతని దవడపై గట్టిగా కొట్టెను ప్రజలు దీనిని గర్హించిరి

మనిలాల్ కోఠారిగారు

దేశీయ సంస్థానముల పట్ల ఎంతయో సానుభూతితో పనిచేయుచు సత్యాగ్రహ ఉద్యమమునందు కారాగారమున కేగిన శ్రీ మనిలాల్ కోఠారిగారిని విదేశీయుల చట్టము క్రింద (Foreigners Act) బొంబాయి ప్రభుత మూడు దేశాంతరవాసమునకు పంప ఆజ్ఞ యొసగిరి

సర్దార్ ఫోటో

అహమదాబాదు మ్యునిసిపల్ హాలునందు సర్దార్ వల్లభాయి పటేలుగారి ఫోటోపటము నుంచుటకై మ్యునిసిపాలిటీవారు వేయి రూపాయల మంజూరీ చేసిరి

సర్ హార్కోర్టు బట్లరు సేన వ్రాసిన లేఖ ప్రకటింపబడదు

ఇట్టి సహాయమే ఇంగ్లాండు చేయును

చింతామణి గారి లేఖను టైమ్సు నిరాకరించుట

రాండు టేబిల్ ప్రతినిధికి దొరకిన గౌరవము

ప్రస్తుతము లండను నందు రౌండు టేబిల్ సభా వేశమున భారత దేశ పక్షమున పాలుగొను చున్న శ్రీ యజ్ఞేశ్వర చింతామణి గారు సర్ హార్కోర్టు బట్లరు వ్రాసిన దేశీయ సంస్థాన రిపోర్టు యెడల హిందూ దేశమునందు విద్యలేని వారు ప్రజాస్వామ్య అభిప్రాయములు తెలియుటకు ... వ్రాసిన లేఖలోని విషయముల విమర్శించుచు నొక బహిరంగ లేఖ వ్రాసి ప్రకటనార్థము లండను టైమ్సుకు పంపగా పత్రికా సంపాదకుల లేఖను ప్రకటించ వీలులేదని తెలిపిరి ప్రస్తుతమా లేఖ హిందూదేశ పత్రికలందు ప్రచురింపబడును

H E. H. The Nizam's State Railway

మహా ఘనత వహించిన నిజాం స్టేటు రైల్వే

ప్రకటన

౧౯౩౦ మౌలాలిడిప్ప

౧౯౩౦ డిసెంబరు ౮ వ తేది సోమవారము దీపములు వెలిగించు (చిరాగాన్) దివసము నాడు ౧౮ గంటలనుండి తెల్లవారి మంగళవారము ౧౦ గంటల వరకు ఫలక్నుమా, హైదరాబాదు (ఎం. జి) బొల్లారము, మధ్యన, హైదరాబాదు (బి జి) సికిందరాబాదు మధ్యన, నడుచు మామూలు లోకలు బండ్లు ఆపి వేయబడును దీనికి బదులు ప్రతి గంటకు (అవసరమున్నచో ఇంకను హెచ్చు) ప్రత్యేక బండ్లు నడుపబడును ఇవి ప్రతి లోకలు స్టేషనులో నిలుచును.

చీఫు కమర్షియల్ మేనేజర్సు ఆఫీసు సికింద్రాబాదు ౨౭ నవంబరు ౧౯౩౦	అనుమతిచే ఇ ఎ ర బర్ను చీఫు కమర్షియల్ మేనేజరు

గోలకొండ ముద్రాక్షరశాల

పలురకముల అచ్చుపనులు బ్లాకు ప్రింటింగు

రూలింగు బైండింగు

గ్రంధములు	పోరములు
రసీదుబుక్కులు	కోటీసులు శుభపత్రికలు
మోటారు టికెట్లు	లెటరు హెడ్సు
సినిమా టికెట్లు	విజిటింగ్ కార్డులు
నమూనా ఫారములు	ప్రామిసరీనోట్లు

తెనుగు ఇంగ్లీషు

అందమగు క్రొత్తటైపులో సిద్ధము చేయబడును. అచ్చుతప్పులు లేకుండా సరిచూచి నియమిత కాలమునకు చేయించి యిచ్చెదము. ముఖ్యముగా జిల్లాల ఆర్డరులు శ్రద్ధతోచేయబడును. సరసమైనధరలు

మేనేజరు
గోలకొండ పవర్ ప్రెస్
తూర్పుబజారు హైద్రాబాదు

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨ సంయోగ్ధరణము	౦-౮-౦
౩ పంచముల చరిత్ర	౦-౪-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౧-౪-౦

ఈ నాలుగు గ్రంధములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జీడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలవారిముత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు

కాళ్లకుబూలిమ్యుతులు నూటికి రు ౩ లు,

గోలకొండ బుక్ డిపో
౧౫ ౦౫, తూర్పుబజారు హైద్రాబాదు (దక్కను)

శాకాహార సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజు హైద్రాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు కార్యాలయములు, పాఠశాలలు, మార్కెట్లు బజారు మొదలగునవి అందుబాటులో గలవు ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు ధరలు అతిచౌక వెంటనే వివరములు కనుగొనుడు

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్ మూర్తిరబ్బర్ స్టాంపు మేకరు
గౌలిగూడ

3 నా. శారీశంకరవర్మ రెసిడెన్సీబజారు

5 ధర్మయ్యాచార్యులుగారు భువనగిరి జిల్లా నల్లగొండ

గోలకొండపత్రిక
తూర్పు బజారు హైద్రాబాదు దక్కను

సంవత్సరము చందా

	రు.	౭-౦-౦
అర్ధ	,,	౩-౮-౦
విడి పత్రిక		-- -౪

Printed and Published by G Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Ed tor K. Pratapa Reddy.